# భువనవిజయం (సాహిత్యరూపకం)

సి.పి. బ్రౌన్ అకాడమీ, పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం సంయుక్తాధ్వర్యంలో 10-11-2009, సాయంత్రం 6.00 గంటలకు ఎన్.టి.ఆర్. ఆడిటోరియంలో **'భువనవిజయం'** సాహిత్యరూపకం ప్రదర్శించబడింది.

ఈ క్రింది విధంగా :

(రాయలవారి ఆస్థానంలో అష్టదిగ్గజకవులు, అతిథికవుల కవితాకేళి)

| | కవులు | | పాత్రలు |
|---|---|---|---|
| 1. | శ్రీకృష్ణదేవరాయలు | – | చక్రవర్తి |
| 2. | తిమ్మరుసు (అప్పాజీ) | – | మహామంత్రి, భువనవిజయ సమన్వయకర్త |
| 3. | అల్లసానిపెద్దన | – | ప్రథమకవి |
| 4. | నందితిమ్మన | – | ద్వితీయకవి |
| 5. | ధూర్జటీ | – | తృతీయకవి |
| 6. | రామరాజభూషణుడు | – | చతుర్థకవి |
| 7. | పింగళిసూరన | – | పంచమకవి |
| 8. | మాదయగారిమల్లన | – | షట్కవి |
| 9. | అయ్యలరాజు రామభద్రుడు | – | సప్తమీకవి |
| 10. | తెనాలిరామకృష్ణుడు | – | అష్టమకవి |
| 11. | నరసరాజుకవి | – | అతిథికవి |
| 12. | మొల్లమాంబ | – | అతిథికవయిత్రి |

శ్రీకృష్ణదేవరాయలు సాహితీ సమరాంగణ సార్వభౌమునిగా, ఆంధ్రభోజునిగా తెలుగుభారతిని అర్చించిన తెలుగుభాషావైతాళికునిగా ప్రసిద్ధి చెందిన చక్రవర్తి. వారి ఆస్థానంలో అష్టదిగ్గజకవీంద్రులు. తమ తమ సాహితీగరిమతో, నిత్యం పరిపాలనా వ్యవహారాలతో సతమతమయ్యే రాయలవారిని, సాహిత్యసుగంధాలను ఆస్వాదించే సాహిత్యప్రియులను అలరించేవారు. ఈ సభను "భువనవిజయం"గా సాహితీప్రియులు "కవనవిజయం"గా ప్రస్తావించేవారు.

**రూపక నేపథ్యం :**

రాయలవారు జైత్రయాత్రలో భాగంగా ఆంధ్రదేశానికి విచ్చేయడం, ఆ విజయోత్సవ వేడుకలను తన అష్టదిగ్గజకవులతో జరుపుకోవడం, ఆంధ్రప్రజలకు భువనవిజయ సాహితీ సుగంధాన్ని అందించాలన్న లక్ష్యంతో, మహామంత్రి, రాయలవారి గురువులైన తిమ్మరుసు సారథ్యంలో కవులగోష్టిని ఏర్పాటుచేయడం జరుగుతుంది. ఈ గోష్టికి అష్టదిగ్గజకవులతోబాటు, మొల్లరామాయణ కవయిత్రి 'మొల్లమాంబ' అతిథి కవయిత్రిగా ఆహ్వానిస్తారు తిమ్మరుసు.

## మొదటి ఆవృతం

అష్టదిగ్గజకవులు, మొల్లమాంబ తమ ఇష్టదేవతాప్రార్థన లేదా రాయలవారి స్తుతిని తమతమ పద్యాలతో వివరిస్తారు.

## రెండవ ఆవృతం

కవులందరూ తమ తమ కావ్యాలలోని ప్రసిద్ధ పద్యాలను (మూడు లేదా నాలుగు) విన్పించే ప్రయత్నం చేస్తారు. ఇంతలో 'ఈర్ష్య' దేశవాసి, 'అసూయ'పూర్ నివాసి 'నరసకవి' ప్రవేశం, తనపరిచయం చేసుకుని, తనకుగల విశిష్టతలు (ఎటువంటి పద్యమునైననూ, తృటిలో వేగంగా వ్రాయగల్గడం, ఏ పద్యమునకైననూ ప్రతిపదార్థమును చెప్పగల్గడం) తెల్పి, అష్టదిగ్గజకవులకు సవాలు విసరడం, దానికి స్పందనగా, తెనాలిరామకృష్ణుడు తన చాతుర్యంతో, చలోక్తులతో, నరసకవికి గర్వభంగం చేస్తాడు.

## మూడవ ఆవృతం

తెలుగుభాషలో గల అద్భుత కవితా విన్యాసమైన, దత్తపది, సమస్యఆపూరణం, వర్ణన వంటి అంశాలను రాయలవారు, తిమ్మరుసు అష్టదిగ్గజకవులకు ప్రశ్నరూపంలో సంధించడం, కవులు వాటిని సమర్థవంతంగా పూర్తి చేయడం, నరసకవి కూడా రామలింగకవికి నాలుగుపదాలను సూచించి (దత్తపది) పూరించమనడం, రామలింగకవి హాస్యభరితంగా అర్థవంతంగా పూర్తిచేయడం ఈ ఆవృత నేపథ్యం.

## ముక్తాయింపు

రాయలవారు కవుల ప్రతిభాపాటవాలకు ముగ్ధుడై, తెలుగు సంస్కృత భాషలను సమన్వయపరిచే రీతిలో కవిత్వాన్ని నిర్వచించే మాలికను ఏ ఒక్క కవియైననూ, ఆశువుగా వెలువరించినచో, ఆ కవిని గండపెండేరసత్కారం కావించగలనని ప్రకటించడం, ఆంధ్రకవితాపితామహుడు అల్లసానిపెద్దన మాలికను ఆశువుగా వల్లించడం, వారికి కృష్ణదేవరాయలు గండపెండేర సత్కారం చేయడం, స్వస్తిమంత్రంతో రూపకం ముగుస్తుంది.

❖ ❖ ❖ ❖ ❖ ❖ ❖